208
14

أصول العقيدة - تلغو

# విశ్వాస మూల సూత్రాలు

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالبديعة
تحت إشراف وزارة الشؤون الإسلامية والأوقاف والدعوة والإرشاد
ص.ب ٢٤٩٣٢ - الرياض ١١٤٥٦ - هاتف ٤٣٣٠٨٨٨ - فاكس ٤٣٠١١٢٢.

# أصول العقيدة

أعده وترجمه للغة التلغو

## شعبة توعية الجاليات في الزلفي

ح المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالبديعة، ١٤٢٨هـ

*فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر*

شعبة توعية الجاليات في الزلفي

أصول العقيدة بلغة التلغو. / شعبة توعية الجاليات في الزلفي.- الرياض، ١٤٢٨هـ

٢٨ ص ، ١٢ × ١٧ سم

ردمك : ٩-٠-٩٩٩٦-٩٩٦٠-٩٧٨

١- العقيدة الإسلامية أ- العنوان

ديوي ٢٤٠ ١٤٢٨/٦٣٢٨

رقم الإيداع : ١٤٢٨/٦٣٢٨

ردمك : ٩-٠-٩٩٩٦-٩٩٦٠-٩٧٨

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం

## ఏకత్వము:

కేవలం అల్లాః (సంతృప్తి) కొరకు అల్లాఃకే ప్రత్యేకముగా చేయు ప్రతీ పని, ప్రతీ ఆరాధనను ఏకత్వమనబడును. (దానినే అరబిలో "తౌహీద్" అందురు). (51: జారియాత్ : 56)లో అల్లాః ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَا خَلَقْتُ الْجِنَّ وَالإِنْسَ إِلاَّ لِيَعْبُدُونِ﴾. الذاريات ٥٦

﴾నేను మానవులను, జిన్నాతులను కేవలము నన్ను ఆరాధించుటకే పుట్టించాను﴿. మరో చోట (4: సూరె నిసా: 36)లో ఇలా ఆదేశించబడింది:

﴿وَاعْبُدُوا اللهَ ولاتُشْرِكُوا بِهِ شَيْئاً.﴾ النساء ٣٦

﴾కేవలము అల్లాఃనే ఆరాధించండి. ఆయనతో ఎవరిని సాటి కల్పించకండి﴿.

తౌహీద్ మూడు రకాలు: (A) రుబూబియ్యత్ (B) ఉలూహియ్యత్ (C) అస్మా వస్సిఫాత్.

## A: తౌహీదె రుబూబియ్యత్:

సృష్టించటము, అధికారము మరియు నిర్వహణములో అద్వితీయుడు కేవలము అల్లాః మాత్రమే. ఆయనే పోషకుడు, జీవన్మరణ ప్రదాత. భూమ్యా-కాశాల అధికారం ఆయన చేతులోనే ఉంది. దీనికి సంబంధించిన నిదర్శనాలు దివ్య గ్రంథంలో చదవండి:

﴿ هَلْ مِنْ خَالِقٍ غَيرُ اللهِ يَرْزُقُكُمْ مِنَ السَّمَآءِ وَالأَرْضِ لا إِلهَ إِلاَّ هُوَ﴾. فاطر ٣

﴾ఆకాశము నుండి భూమి నుండి అల్లాః దప్ప వేరే సృష్టికర్త మీకు ఆహారము నొసంగువాడు గలడా? ఆయన దప్ప వేరే ఆరాధింపదగిన వాడెవడు లేడు﴿. (35: సూరె ఫాతిర్ : 3).

﴿ تَبَارَكَ الَّذِى بِيَدِهِ الْمُلْكُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴾ الملك ١

﴾ఎవని చేతిలో సమస్త లోకపాలన గలదో ఆ అల్లాః చాల మహిమ గలవాడు మరియు ఆయన సర్వము చేయు శక్తి గలవాడు﴿. (67: ముల్క్: 1).

అల్లాః అధికారం విశ్వమంతటిలో ఉంది. తనిష్ట ప్రకారం అందులో మార్పు చేస్తాడు. నిర్వహణములో అద్వితీయుడు కేవలం అల్లాః మాత్రమే. సృష్టి కార్యాలు నెరవేర్చు వాడు ఆయనే. చదవండి ఆయన ఆదేశం:

﴿ أَلَا لَهُ الْخَلْقُ وَالْأَمْرُ تَبَارَكَ اللهُ رَبُّ الْعَالَمِينَ ﴾ الأعراف ٥٤

﴾వినండి! సృష్టించుట, ఆజ్ఞాపించుట ఆయన పనే. సర్వ లోకములకు పోషకుడగు అల్లాః గొప్ప మహిమగలవాడు﴿. (7: ఆరాఫ్ :54).

అతని ఈ "తద్ బీర్" (నిర్వహణ) కార్యక్రమము సర్వసృష్టిలో జారి ఉంది.

తౌహీద్ యొక్క ఈ రకాన్ని తిరస్కరించినవారు చాలా అరుదు. వారు సయితం బాహ్యంగా తిరస్కరించినా, వారి అంతరాత్మ మట్టుకు దాన్ని ఒప్పు కుంటుంది. చదవండి ఈ వాక్యం (ఫిరౌన్ వాళ్ళ గురించి ఉంది):

﴿وَجَحَدُوا بِهَا وَاسْتَيْقَنَتْهَا اَنْفُسُهُمْ﴾ النمل ١٤

﴾వారు ఆ సూచనలను తిరస్కరించారు. అయితే వారి హృదయాలు మట్టుకు వాటిని అంగీకరించాయి﴿. (27: నమ్ల్: 14).

## B: తౌహీదె ఉలూహియ్యత్:

ఆరాధనలకు అర్హుడయిన అద్వితీయుడు ఆ పరమ పవిత్రుడు మాత్రమే. పూజా చేయుటకు మరియు సాన్నిధ్యము పొందుటకు అల్లాహ్‌తో మరెవ్వరిని పెట్టుకోకూడదు. ఈ తౌహీద్‌ను పాటించటానికే అల్లాహ్ సృష్టిని సృష్టించాడు. చదవండి ఈ అల్లాహ్ ఆదేశాన్ని:

﴿وَمَا خَلَقْتُ الْجِنَّ وَالإِنْسَ إِلاَّ لِيَعْبُدُونِ﴾. الذاريات ٥٦

﴾నేను మానవులను, జిన్నాతులను కేవలము నన్ను ఆరాధించుటకే పుట్టించాను﴿. (51: జారియాత్: 56).

ఈ విషయమే (ప్రజలకు క్లుప్తముగ బోధించడానికి) ప్రవక్తలు పంపబడ్డారు. గ్రంథాలు అవతరించాయి. దీని సాక్ష్యాధారం చదవండి దివ్య ఖుర్ఆన్‌లో:

﴿وَمَا أَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رَسُوْلٍ إِلاَّ نُوْحِيْ إِلَيْهِ أَنَّهُ لاَ إِلَهَ إِلاَّ أَنَا فَاعْبُدُونِ﴾ الانبياء ٢٥

﴾మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా, అతనికి వహీ ద్వారా, "నేను తప్ప దేవుడు లేడు. కనుక మీరు నాకే దాస్యం చేయండి" అనే విషయాన్ని తెలియజేశాము﴿. (21: అంబియా: 25).

తౌహీద్ యొక్క ఈ రకాన్నే బహుదైవారాధకులు తిరస్కరించారు, వారి ప్రవక్తలు వారిని ఈ తౌహీద్ యొక్క బోధ చేసినప్పుడు. దీనికి ఖుర్ఆన్ సాక్ష్యం ఇస్తుంది:

﴿قَالُوْا أَجِئْتَنَا لِنَعْبُدَ اللهَ وَحْدَهُ وَنَذَرَ مَا كَانَ يَعْبُدُ آبَاءَنَا﴾ الاعراف ٧٠

﴾(బహుదైవారాధకులు తమ ప్రవక్తలకు ఇలా జవాబిచ్చారు): "నీవు మా వద్దకు రావటానికి కారణం, మేము ఒక్క అల్లాహ్‌నే ఆరాధించాలనా, మా తాత ముత్తాతలు పూజిస్తూ వచ్చిన వాటిని విసర్జించాలనా?﴿. (7: ఆరాఫ్: 70).

అందుకే ఇబాదత్, ప్రార్థన, ఆరాధన యొక్క ఏ ఒక రకము కూడా అల్లాః మేతరుల కొరకు చేయుట ఎంత మాత్రం సమంజసం కాదు. ఆ అల్లాః మేతరులు ఎవరైనా సరే: దైవదూతలు, ప్రవక్తలు, మహాభక్తులు. సృ షులలో ఎవ్వరినీ కూడ అల్లాఃతో సాటి కల్పించ కూడదు.

## C: తౌహీదె అస్మా వస్సిఫాత్:

అల్లాః యొక్క పవిత్ర నామములు, గుణములు ఖుర్ఆనులో మరియు ప్రవక్త ﷺ గారి ప్రవచనాల్లో ఎలా వివరించ బడ్డాయో అలాగే విశ్వసించాలి. సృష్టిరాసుల విశేషములతో పోల్చకూడదు. నిరాకారునిగా భావించకూడదు. తిరస్కరించకూడదు మరియు తారుమారు చేయకూడదు. ఆయన గుణ నామములను యధార్థంగా నమ్మాలి. యదార్థానికి విరుద్ధంగా కాదు. ఉదా:

1: పవిత్రుడైన అల్లాః "అల్ హయ్యు వల్ ఖయ్యూమ్" తన నామములని తెలిపాడు. ఇవి రెండు ఆయన పేర్లని నమ్మాలి. ఆ పేరులో ఉన్న భావమును కూడ విశ్వసించాలి. అనగ ఆయన శాశ్వతముగా ఉండువాడు. ఆయనకు ముందు ఎవరు లేరు తరువాత ఎవరు లేరు. ఆయన (సజీవుడు, నిత్యుడు). అదే విధముగ "సమీఅ్" ఆయన పేరు, "సమఅ్" (వినుట) ఆయన "సిఫత్" గుణములలో ఒక గుణము. మరియు ఆయన వినువాడు కూడా అని విశ్వసించాలి. ఉదా: 2: అల్లాః ఆదేశం:

﴿ وَقَالَتِ الْيَهُودُ يَدُاللهِ مَغْلُولَةٌ غُلَّتْ أَيدِيهِمْ وَلُعِنُوا بِمَا قَالُوا بَلْ يَدَاهُ مَبْسُوطَتَانِ يُنفِقُ كَيْفَ يَشَاءُ ﴾ المائدة ٦٤

యూదులు "అల్లాః చేతులు కట్టుబడినవి" అని పలుకుచున్నారు. వారి చేతులే కట్టుబడుగాక! వారు పలికిన దానికి వారికి శాపమున్నది. అల్లాః

చేతులు విచ్చులవిడిగానున్నవి. తాను కోరునట్లు వినియోగ పరుచు చున్నాడు﴾. (5: మాఇద: 64).

ఈ వాక్యంలో అల్లాః తనకు రెండు చేతులున్నవని, దాని ద్వార తనిష్టాను-సారం అనుగ్రహాలు నొసంగుతాడని తెలిపాడు. అయితే అల్లాఃకు రెండు చేతులున్నవని, దాని ద్వార తనిష్టాను సారం అనుగ్రహాలు నొసంగుతాడని విశ్వసించడము మనపై విధియుంది. కాని మానవుల చేతులతో పోల్చ కూడదు. అలా ఉంటాయని ఊహించకూడదు. చదవండి ఈ ఆదేశం:

﴿ لَيسَ كَمِثْلِهِ شَيْءٌ وَهُوَ السَّمِيعُ الْبَصِير ﴾ الشورى ١١

﴾ఆయనకు పోలినది ఏదిలేదు. మరియు ఆయన వినువాడు చూచువాడు". (42: షూరా :11).

ఈ "తౌహీద్" యొక్క సారాంశమేమనగ అల్లాః నామములను, గుణము-లను ఇతరులతో పోల్చకుండ, తారుమారు చేయకుండ, నిరాకరించకుండా తను ఖుర్ఆనులో చెప్పిన తీరు మరియు ప్రవక్త ﷺ ప్రవచనాల్లో వచ్చిన తీరు యధార్థంగా విశ్వసించాలి.

## "లా ఇలాహ ఇల్లల్లాః"యొక్క భావము:

"లాఇలాహ ఇల్లల్లాః" ఇస్లాం యొక్క పునాది. ఇస్లాములో దాని స్థానము చాల గొప్పది. అది ఇస్లాం మూల స్థంబాలలో మొదటి స్థంభము. విశ్వాస భాగాలలో ముఖ్య భాగము. మరియు కర్మముల అంగీకారము ఆ వచనాన్ని (హృదయ పూర్వకంగ) పఠించి దాని ప్రకారం ఆచరించడముపైనే ఆధార పడియుంది.

దాని వాస్తవ భావం: "వాస్తవంగా అల్లా తప్ప వేరెవరు ఆరాధనలకు అర్హులు కారు". దీని భావము అల్లాః దప్ప సృష్టికర్త ఎవడు లేడు, అల్లాః దప్ప శూన్యము నుండి ఉనికిలోకి తెచ్చేశక్తి గలవాడెవడు లేడు అని కాదు. లేక విశ్వంలో అల్లాః తప్ప మరేమి లేదు అనీ కాదు.

ఈ వచనములో రెండు విషయాలున్నవి: ఒకటి అనంగీకారము ఇది "లా ఇలాహ" అన్న పదములో ఉంది. అనగ ఉలూహియ్యత్ ను (ఈశ్వరత్వాన్ని) ప్రతి వస్తువు నుండి నిరాకరించుట. రెండవది అంగీకారము ఇది "ఇల్లల్లాః" అన్న పదములో ఉంది. అనగ (ఉలూహియ్యత్) ఈశ్వరత్వానికి అర్హతగల అద్వితీయుడు అల్లాః మాత్రమేనని, ఆయనకు భాగస్వాముడెవడు లేడని నమ్ముట.

అల్లాః తప్ప మరెవ్వరి పూజ, ప్రార్థన చేయరాదు. పూజా, ఆరాధనలోని ఏఒక భాగాన్ని కూడ అల్లాః దప్ప ఇతరులకు చేయుట యొగ్యం లేదు. ఏ వ్యక్తి "కలిమహ్" యొక్క ఈ వాస్తవభావాన్ని తెలుసుకొని దాన్ని పఠిస్తాడో, దాని ప్రకారము ఆచరిస్తాడో మరియు ధృఢ విశ్వాసముతో "షిర్క్" బహుదైవారాధనను తిరస్కరించి, అల్లాః ఏకత్వమును విశ్వసిస్తాడో అతడే వాస్తవ ముస్లిం (విధేయుడు). ఇలాంటి విశ్వాసముంచకనే ఆచరించు వాడు మునాఫిఖ్ (వంచకుడు). మరియు దీనికి వ్యతిరేకంగా ఆచరించువాడు అది అతను నోటితో పలికినా "ముష్ రిక్" (బహుదైవారాధకుడు) "కాఫిర్" (తిరస్కారి) అవుతాడు.

## "లాఇలాహ ఇల్లల్లాః" ఘనత:

దాని ఘనతలు చాల ఉన్నవి అందులో కొన్ని క్రింద తెలుపబడుతున్నవి.

1: ఈ కలిమహ్ సదా నరకములో నుండుటనుండి కాపాడుతుంది. ప్రవక్త ﷺ చెప్పారు:

(( يُخرَجُ مِنَ النَّارِ مَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ الله وَفِي قَلبِهِ وَزنُ شَعِيرَةٍ مِن خَيرٍ، وَمَن قَالَ لا إِلَهَ إِلا الله وَفِي قَلبِه وَزنُ بُرَّةٍ مِن خَيرٍ، وَيُخرَجُ مِن النَّارِ مَن قَال لا إله إلا الله وَفِي قَلبِه وَزنُ ذَرَّةٍ مِن خَيرٍ )).

"లాఇలాహ ఇల్లల్లాహ్" పఠించిన వాని హృదయము లో జొన్న గింజంత విశ్వాసము ఉన్న, గోదుమ గింజంత ఉన్న, రవ్వంత ఉన్న అతను నరకం నుండి తీయబడుతాడు. (బుఖారి, ముస్లిం).

2: ఈ కలిమహ్ ప్రకారం (జీవించుటకే) మానవులు జిన్నాతులు సృష్టింప బడ్డారు. (51: జారియాత్: 56)లో అల్లాహ్ ఇలా ఆదేశించాడు:

﴿ وَمَا خَلَقتُ الجِنَّ وَالإِنسَ إِلاَّ لِيَعبُدُون ﴾ الذاريات ٥٦

﴾నేను మానవులను, జిన్నాతులను నన్ను ఆరాధించుటకే సృష్టించాను﴿.

3: దీని ప్రచారం కొరకే ప్రవక్తలను పంపబడింది, గ్రంథాలు అవతరింప జేసింది. అల్లాహ్ ఆదేశం:

﴿وَمَا أَرسَلنَا مِن قَبلِكَ مِن رَسُولٍ إلا نُوحِي إِلَيهِ أَنَّهُ لاإِلَهَ إِلا أنا فاعبُدون﴾ الأنبياء ٢٥

﴾నీకు పూర్వము మేము పంపిన ప్రతి ప్రవక్తకు "నేను దప్ప వే దగిన దేవుడు లేడు, కావున నన్నే ఆరాధించండి". అని సం యున్నాము﴿. (21: అంబియ: 25).

4: ప్రవక్తలందరు ప్రచార ఆరంభము ఈ కలిమహ్ ద్వారనే చేసారు.

﴿ اعبُدُوا الله مَالَكُمْ مِنْ إِلهٍ غَيرُه ﴾ الأعراف ٧٣

﴾మీరు అల్లాహ్నే ఆరాధించండి. ఆయన దప్పవేరు దేవుడు మీకు లేడు﴿. (7: ఆరాఫ్: 73)

5: అల్లాః జిక్ర్ (స్మరణము)లో గొప్ప ఘనత గలది ఈ కలిమహ్. ప్రవక్త ﷺ చెప్పారు:

(( أفضَلُ مَا قُلتُ أنَا وَالنَّبِيُّونَ مِن قَبْلِي لا إله إلا الله وَحدَهُ لاشَرِيكَ لَهُ )) الموطأ

"నేను మరియు నాకు పూర్వ ప్రవక్తలు పఠించిన గొప్ప ఘనత గల జిక్ర్ (కలిమహ్) "లాఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లాషరీక లహు". (మొఅత్త ఇమాం మాలిక్).

## "లాఇలాహ ఇల్లల్లాః" యొక్క నిబంధనలు:

దీని యొక్క నిబంధనలు ఏడున్నవి. వాటిని ఏలాంటి కొరత లేకుండ పాటిస్తేనే వాస్తవంగా ఈ కలిమహ్ పఠించినట్టు.

1: ఇల్మ్: దీని వాస్తవ భావము రెండు రకాలుగా తెలుసుకొనుట. అనగ పైన తెలిపిన ప్రకారం) అనంగీకారము, అంగీకారము. మరియు దాని ప్రకారము ఆచరించుట. అల్లా దప్ప వేరె ఆరాధ్యనీయుడు లేడు, ఇతరుల ఆరాధన వ్యర్థము తుఛ్ఛము అని తెలుసుకొని దాని ప్రకారం ఆచరించు వాడే దాని భావమును తెలుసుకున్న వాడు. అల్లాః ఆదేశం:

﴿ فَاعْلَمْ أَنَّهُ لا إله إلاَّ الله﴾ محمد ١٩

﴾తెలుసుకో! అల్లాః దప్ప వేరు ఆరాధింపదగిన వాడెవడు లేడు﴿. (47: ముహమ్మద్: 19). ప్రవక్త ﷺ చెప్పారు:

(( مَن مَاتَ وَهُو يَعلَم أنه لا إله إلا الله دَخَلَ الجَنَّة )).

"అల్లాః దప్ప వేరు ఆరాధింప దగిన వారెవరు లేరని తెలుసుకొని మరణించిన వారు స్వర్గములో చేరుదురు. (ముస్లిం).

2: యఖీన్: మనశ్శాంతి గలిగే పూర్తి నమ్మకము మరియు మనుష్యులలో జిన్నాతులలోగల షైతానులు కలగజేసే అనుమానములో పడక గాఢ విశ్వాసముతో ఈ కలిమహ్ పఠించాలి. అల్లాః ఆదేశం:

﴿ إنَّما المُؤمِنُونَ الَّذِينَ آمَنُوا بِالله ثُمَّ لَمْ يَرْتَابُوا ﴾ الحجرات ١٥

﴾ఎవరు అల్లాః యందు ఆయన ప్రవక్తలయందు విశ్వాసము కలిగిన పిదప సందేహములు వహింపరో వారే విశ్వాసులు﴿. (49: హుజ్రాత్: 15).

ప్రవక్త ﷺ చెప్పారు: "ఎవరైతే "అల్లా దప్ప వేరెవరు ఆరాధనలకు అర్హులు కారు. ముహమ్మద్ ﷺ అల్లాః ప్రవక్త అని విశ్వసించి ఏలాంటి సందేహము వహింపక అల్లాః వద్ద చేరుకుంటారో వారు స్వర్గములో చేరుదురు. (ముస్లిం).

3: అల్ ఖబూల్: నాలుక మరియు హృదయముతో ఈ కలిమహ్ ద్వారా రుజువయ్యే విషయాలన్నిటిని సమ్మతించాలి. ప్రవక్త ﷺ చెప్పిన విషయా-లన్నిటిని విశ్వసించాలి. ఏ ఒక దానిని కూడ విస్మరించ కూడదు.

﴿ آمَنَ الرَّسُولُ بِمَا أُنزِلَ إِلَيهِ مِن رَبِّهِ وَالْمُؤْمِنُونَ كُـلٌّ آمَـنَ بِاللـهِ وَمَلائِكَتِـهِ وَكُتُبِـهِ وَرُسُلِهِ لاَ نُفَرِّقُ بَيْـنَ أَحَـدٍ مِـن رُسُـلِهِ وَقَـالُوا سَـمِعْنا وَأَطَعْنَـا غُفْرَانَـكَ رَبَّنَـا وَإِلَيْـكَ الْمَصِير ﴾ البقرة ٢٨٥

﴾ప్రవక్త తన ప్రభువు నుండి తనకు నొసంగబడిన గ్రంథమును విశ్వసించెను. ముసల్మానులు కూడ విశ్వసించిరి. అందరు అల్లాఃను, అతని దూతలను, గ్రంథములను, ప్రవక్తలను విశ్వసిస్తు 'మేము ఆయన ప్రవక్తల మధ్య వ్యత్యా-సము పాటించము, మేము వింటిమి విధేయులైతిమి, మా ప్రభువా! నీ మన్నింపును వేడుకొను చున్నాము, నీ వద్దకే మరలి వచ్చు వారులము' అని అంటారు﴿. (2: బఖర: 285).

దొంగచేతులు నరకడం, వ్యభిచారున్ని రాళ్ళతో గొట్టి చంపడం, ఒకరికి మించి భార్యలను చేసుకొనుట, ఆస్తులు పంచుట లాంటి ఇస్లాము ధర్మములలో, హద్దుల్లో అభ్యంతరము చేయుట లేక రద్దు చేయుట కూడా కొన్నిటిని సమ్మతించి, కొన్నిటిని తిరస్కరించినట్టే. గాఢ విశ్వాసుల విషయము అల్లాః ఇలా తెలిపాడు:

﴿ وَمَا كَان لِمُؤمِنٍ وَلا مُؤمِنَةٍ إذا قَضَى اللهُ وَرَسوُله أمرًا أن يَكُون لَهُمُ الخِيَرَةُ مِـن أمرِهِم ﴾ الأحزاب ٣٦

﴿అల్లాః మరియు ఆయన ప్రవక్త ఒక పనిని విధించినప్పుడు విశ్వసించిన పురుషునికి గాని స్త్రీకి గాని వారి పనియందు అధికారముండనేరదు﴾. (33: అహ్జాబ్:36).

4: ఇన్ఖియాద్: ఏక భక్తితో లొంగిపోవుట. ఖబూల్ మరియు ఇన్ఖియాద్ లో తేడ ఏమనగ: కేవలం నోటితో పఠించి అంగీకరించుట ఖబూల్. నోటి తో పఠించి దాని ప్రకారం ఆచరించుట ఇన్ఖియాద్. ఒక వ్యక్తి దాని అర్థ భావాలన్నిటిని తెలుసుకొని దాన్ని ఒప్పుకొని దాని ప్రకారం ఆచరించక పోతే అతనికి ఏమి లాభము లేదు. అల్లాః ఆదేశం చదవండి:

﴿ وَأَنِيبُوا إلى رَبِّكُم وَأَسلِمُوا له ﴾ الزمر ٥٤

﴿మీరు మీప్రభువు వైపుకు మరలి ఆయనకే విధేయత చూపండి﴾. (39: జుమర్: 54). మరో చోట ఇలా ఆదేశించడం జరిగింది:

﴿ فَلا وَرَبِّكَ لا يُؤمِنُونَ حتّى يُحَكِّمُوكَ فِيما شَجَرَ بَينَهُم ثُمَّ لايَجِـدُوا فِى أنفُسِـهِم حَرَجًا مِمَّا قَضَيتَ وَيُسَلِّمُوا تَسْلِيما﴾النساء ٦٥

﴿ని తమలోని జగడముల తీర్పునకై నిన్ను న్యాయ-నిర్ణేతగ మరియు నీవు చేయు తీర్పును గూర్చి వారు తమ మనస్సులో

సంకట పడక సంతోషముతో నంగీకరించ నంతవరకు వారు విశ్వాసులు కారు﴿. (4: నిసా :65).

5: అస్సిద్ఖ్: స్వఛ్ఛమైన విశ్వాసముతో అల్లాహ్‌ను నమ్మాలి. ప్రతి విషయంలో సత్యమునే పాటించాలి. అల్లాహ్ ఇలా సెలవిచాడు:

﴿ يَا أَيهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا الله وَكُونُوا مع الصادِقِين ﴾ التوبة ١١٩

﴾ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. సత్యవంతులతో నుండండి﴿. (9: తౌబ: 119). ప్రవక్త ﷺ ఉపదేశించారు:

((من قال لاإله إلا الله صادقا من قلبه دخل الجنة)). رواه أحمد في المسند

"హృదయాంతర సత్యముతో 'లాఇలాహ ఇల్లల్లాహ్' పఠించినవారు స్వర్గంలో చేరుదురు". (అహ్మద్). కేవలం నోటితో పలికి హృదయాంతరముతో దాన్ని విశ్వసించకుంటె మోక్షము లేదు. అట్టి వారు మునాఫిఖ్ (వంచకులు). ఇలా చేయడముతో ప్రవక్త ﷺపై అవతరించిన దానిని తిరస్కరించినట్లగును మరియు అల్లాహ్ ఆజ్ఞకు వ్యెతిరేకమగును. (24: నూర్ :54)లో అల్లాహ్ ఆదేశం:

﴿ قُل أطِيعُوا الله وأطِيعوا الرسول ﴾ النور ٥٤

﴾అల్లాహ్‌కు విధేయులు కండి, దైవప్రవక్త ఆదేశాలను పాటించండి﴿.

6: ఇఖ్లాస్: ప్రతి పని షిర్క్ దరి దాపులకు తాక కుండ కేవలం అల్లాహ్ సంతృప్తి కొరకే చెయ్యాలి. అల్లాహ్ సంతృప్తి కొరకు చేయునప్పుడు ప్రొగడ్త చేయబడాలని, పేరు పొందాలని, మజూరి దొరకాలని, అల్లాహ్ తప్ప ఇతరులను సంతృప్తి చెయ్యడానికి, అల్లాహ్ చూపిన మార్గాన్ని విడనాడి తాతముత్తాతల ఆచారాన్ని పాటిస్తూ చేయకూడదు. కేవలం అల్లాహ్ అభిష్టాన్ని మరియు పరలోక సాఫల్యము పొందడానికే చెయ్యాలి. మరియు అల్లాహ్ దప్ప వేరొకరు దాని ఫలితమిస్తారని వారివైపున మ్రొగ్గ కూడదు. అల్లాహ్ ఆదేశం:

﴿ ألا لله الدِّينُ الْخَالِص ﴾ الزمر ٣

﴾వినండి! నిర్మలమైన భక్తితో ప్రార్థన అల్లాహ్ కే తగును﴿. (39: జుమర్ : 3).

﴿ وَمَا أُمِرُوا إلا لِيَعْبُدُوا اللهَ مُخْلِصِين لَه الدِّين ﴾ البينة ٥

﴾వారు ప్రార్థనను అల్లాహ్ కుగానే ప్రత్యేకించి, నిశ్చల భక్తితో అల్లాహ్ నే ఆరాధింపవలెనని ఆజ్ఞాపించియున్నాము. (98: బయ్యినః: 5).

ఇత్ బాన్ ؓ ఉల్లేఖనలో ప్రవక్త ﷺ చెప్పారు: "అల్లాహ్ అభీష్టాన్ని పొందుటకు 'లాఇలాహ ఇల్లల్లాహ్' చదివిన వారిపై నిశ్చయముగా అల్లాహ్ నరకమును నిషేధించెను" (బుఖారి, ముస్లిం).

7: అల్ ముహబ్బః: అనగ ప్రేమ. అల్లాహ్ మరియు ప్రవక్త ﷺ ప్రేమ ఇతరుల ప్రేమకన్న ఎక్కువ ఉండవలెను. ఆయన (శిక్షనుండి) భయపడుతు ఆయన (కరుణను) ఆశిస్తు ఆయన్ని ప్రేమించాలి. అదే విధముగ అల్లా ప్రేమించు వాటిని ప్రేమించవలెను. ఉదా: మక్క, మదీన, మస్జిద్ లు. రమజాన్ మాసము, జిల్ హిజ్జ పదిరోజులు. ప్రవక్తలు, దూతలు, సత్యవంతులు, త్యాగ మూర్తులు, మహాభక్తులు. నమాజ్, రోజ, హజ్, జిక్ర్, ఖుర్ ఆన్ పారాయణము ఇతర ఆరాధనలు. అదే విధముగ అల్లా ప్రేమించువాటిని మన ఇచ్ఛ, కోరికల కన్న ఎక్కువగా ప్రేమించాలి. అల్లాహ్ ప్రేమించని వాటిని ప్రేమించకనుండాలి. ఉదా: కుఫ్ర్, పాపము, దోషము. మరియు కుఫ్ఫార్ లను ప్రేమించకుండ దూరముండాలి. అల్లాహ్ ఇలా చెప్పాడు:

﴿ يا أيها الذين آمنوا مَن يَرتَدَّ مِنكُم عَن دِينه فَسَوفَ يأتي الله بِقَومٍ يُحِبُّهُم وَيُحِبُّونَه أذِلَّةَ على المُؤمِنين أعِزَّةَ عَلىالكافِرين يُجَاهِدُون فِي سبيلِ الله وَلا يَخافُون لَومَةَ لائِم ﴾ المائدة ٥٤

﴿ఓ విశ్వాసులారా మీలోనెవరైన తన మతమును వదలి పోయిన సమీపము లోనే అల్లాః తనకు ప్రియులై తన్ను ప్రేమించునట్టి జనులను తెచ్చును, వారు ముసల్మానుల పట్ల మృదు హృదయులు. అవిశ్వాసుల పట్ల కఠినులు. అల్లా మార్గములో యుద్ధము చేయువారు. వారు నిందిచువారి నిందలకు భయపడని వారగుదురు﴾. (5: మాఇద: 54).

## 'ముహమ్మదుర్ రసూలుల్లాః' యొక్క భావము :

నోటి ద్వార మనసు ద్వార 'ముహమ్మద్' ﷺ అల్లాః దాసుడు. సర్వ మానవాలికి అల్లాః యొక్క ప్రవక్త అని విశ్వసించాలి. ఆయన చెప్పిన మాటను సత్యముగ నమ్మి పాటిస్తూ, వద్దన్న పనినుండి భయపడుతూ దూరముండాలి. అల్లాః యొక్క ఆరాధన ఆయన చూపిన విధంగానే చెయ్యాలి.

"ముహమ్మదుర్ రసూలుల్లాః" అని సాక్ష్యమిచ్చినప్పుడు రెండు మూల విషయాలను గ్రహించాలి. అవి "అబ్దుహూ వ రసూలుహూ" (అల్లాః దాసుడు మరియు ప్రవక్త). ఈ రెండు పదాలు వారి హక్కులో హెచ్చు తగ్గులు చేయుట నుండి కాపాడుతాయి. ఆయన అల్లాః దాసుడు మరియు సందేశహరుడు కూడ. ఈ రెండు గుణములలోనే ఆయన సర్వ మానవాలిలో గొప్ప ప్రావీణ్యత గలవారు. "అబ్దు" అనగా అల్లాః దాసుడు, మన లాంటి ఒక మనిషి. సర్వ మానవాలిలో ఆయన గొప్ప ఘనత గలవారు. అల్లాః ఆదేశం చదవండి:

﴿ قُلْ إِنَّمَا أَنَا بَشَرٌ مِثْلُكُمْ... ﴾ الكهف ١١٠

﴿నేను మీవంటి ఒక మానవుడినే నా వద్దకు 'వహీ' సందేశము వచ్చుచున్నది. అని ఓ ప్రవక్త పలుకుము﴾. (18: కహఫ్:110) మరో చోట:

﴿ اَلْحَمْدُ لله الَّذِي اَنزَلَ عَلى عَبدِهِ الكِتَابَ وَلَم يَجْعَلْ لَهُ عِوجَا﴾ الكهف ١

﴾తన దాసునిపై గ్రంథము పంపినట్టి అల్లాహ్ కే సర్వ స్తోత్రములు ఉన్నవి. అందెట్టి వంకర (విషయము) ఉంచలేదు﴿. (18: కహఫ్:1).

"రసూల్" అనగ అతడు సర్వ మానవాలికి శుభవార్త నిచ్చు, హెచ్చరించు ప్రవక్త అని అర్థం. ఈ రెండు ("అబ్ద్", "రసూల్") గుణాలు ఆయన పట్ల అతిశయమించుట నుండి కాపాడుతాయి. ఎందుకనగ ఆయన అనుచరులు అని ఆరోపణ చేసేవారు కొందరు ఆయన స్థానాన్ని, హక్కును అర్థం చేసు కోక అతిశయమించి ఆయన్ని అల్లాహ్ తో సమానంగ పోలుస్తారు. అల్లాహ్ తో గాక ఆయనతో మొరపెడతారు. అవసరాలు తీర్చడం కష్టాలు తొలగించడం లాంటి అల్లాహ్ శక్తిలోనున్న వాటిని ఆయనతో కోరుతారు. కొందరు ఆయన్ని ప్రవక్తగ నమ్మడము లేదు. ఆయన అనుకరణ ఏ విధంగనయితే చెయ్యాలో అలా చేయకుండ ఆయన తెచ్చిన విషయాలకు వ్యతిరేకమైన విషయాలను నమ్ముతున్నారు. (ఇది తప్పు)

## ఇస్లాము ధర్మము యొక్క మూల సూత్రాలు:

ఖుర్ఆన్, హదీసుల ఆధారంగా తెలిసిన విషయమేమనగా శారీరక మరియు వాజ్మాలిక ఆరాధనలు అంగీకరించబడుటకు సత్య విశ్వాసము చాల ముఖ్యము. గాఢ విశ్వాసముతో కూడని శారీరక మరియు వాజ్మాలిక కర్మలన్నియు వ్యర్థము. అల్లాహ్ ఆదేశం:

﴿ وَمَن يَكْفُرْ بِالإِيمانِ فَقَدْ حَبِطَ عَمَلُه وَهُو فِي الآخِرَةِ مِنَ الخَاسِرِين ﴾ المائدة ٥

﴾ఎవడు విశ్వాసమార్గమును తిరస్కరించునో వాని కర్మలు వ్యర్థమగును. వాడు పరలోకమందు నష్టము పొందువారిలో చేరును﴿. (5: మాఇద: 5). మరోచోట ఇలా ఉంది అల్లాహ్ ఆదేశం:

﴿ وَلَقَد أوحِيَ إلَيكَ وَإلى الَّذِين مِن قَبلِك لِئن أشرَكتَ لَيحبَطَنَّ عَمَلُك ولَتَكونَنَّ مِن الخَاسِرين ﴾ الزمر ٦٥

﴾నీవు అల్లాఃకు సాటి కల్పించుతే నీవు చేసిన కర్మ వృథా పోవును. నీవు నష్టము పొందు వారిలో చేరుదువు. అని సందేశము నీకు, నీకు పూర్వము గడిచిన ప్రవక్తలకు పంపబడి యున్నది﴿. (39: జుమర్: 65).

విశ్వాస మూల సూత్రాలు ఆరున్నవి: (1) అల్లాఃపై, (2) దైవ దూతలపై, (3) అల్లాః పంపిన గ్రంథాలపై, (4) ప్రవక్తలపై, (5) ప్రళయ దినముపై, (6) మంచి, చెడు 'తఖ్దీర్' (అదృష్టం)పై విశ్వసించడం. ఈ ఆరు మూల సూత్రాలే నిజమైన విశ్వాసము ఇట్టి వివరాలతోనే అల్లాః యొక్క దివ్య గ్రంథము అవతరించింది మరియు ప్రవక్త ﷺ పంపబడ్డారు.

## 1: (ఈమాన్ బిల్లాః) అల్లాఃపై విశ్వాసం:

వాస్తవ ఆరాధ్య దైవం, ఆరాధనలకు అర్హుడు ఆయన తప్ప మరెవ్వడు లేడు. ఆయనే మానవుల సృష్టికర్త, వారికి మేలు జేసి వారి జీవనోపాయాన్ని అందించువాడు. ఆయనే వారి రహస్య బహిరంగ విష యాలన్ని తెలిసిన-వాడు. పుణ్యాత్ములకు మంచి ఫలితము, పాపా త్ములకు శిక్షించు శక్తి గలవాడు ఆ అల్లాః మాత్రమేనని. ఆయన ఇరుజాతులను (మానవులు, జిన్నాతులు) కేవలం తన ఆరాధన కొరకే పుట్టించాడని వారికి ఇదే ఆజ్ఞా పించాడని విశ్వసించాలి. అల్లాః ఆదేశం:

﴿ وما خَلقتُ الجنَّ والإنسَ إلا لِيَعبُدون، ما أُريدُ مِنهُم مِن رِزقٍ وما أُريدُ أن يُطعِمُون، إن الله هُو الرزّاقُ ذُوا القُوَّةِ المَتِين﴾ الذاريات ٥٦-٥٨

﴾నేను జిన్నాతులను మానవులను నన్ను ఆరాధించుటకే పుట్టించాను. నేను వారి నుండి జీవనోపాయము కోరుట లేదు. మరియు వారు నాకు ఆహారము పెట్టవలెనని కోరుట లేదు. అల్లాహ్‌యే అందరికి ఆహారము పెట్టువాడు, శక్తి మంతుడు. చాల బలము గలవాడు﴿. (51: జారియాత్ : 56-58).

అల్లా ప్రవక్తలను, గ్రంథాలను దీని ప్రచారం కొరకు మరియు దీనికి వ్యతిరేక మున్న విషయాల నుండి హెచ్చరించుటకే పంపాడు. అల్లాః ఆదేశం:

﴿ وَلَقد بَعَثْنا فِي كُلِّ أُمَّةٍ رسُولاً أنِ اعبُدُوا الله واجتَنِبُوا الطَّاغُوت﴾ النحل ٣٦

﴾మీరు అల్లాహ్‌నే ఆరాధించండి. చిల్లర దైవములను, విగ్రహములను వదలండని సెలవిచ్చి ప్రతి జాతి వద్దకు ప్రవక్తలను పంపి యున్నాము". (16: నహల్ :36).

ఈ ఆరాధన యొక్క వాస్తవ విషయమేమనగ ప్రతి ఆరాధన; దుఆ, (ఆయన శిక్షల) భయము, (ఆయన కారూణ్యం పట్ల) ఆశ, నమాజ్, ఉపవాసము, జిబహ్, మ్రొక్కుబడులన్నియు కూడ ఆయనకే ప్రత్యేకించి, శిరస్సువహించి, హీనస్వరంతో, దైవ భీతితో హృదయం ఆయన ఔన్నత్యాల ముందు కంపించి పోతూ పూర్తి ప్రేమ మరియు ఆయన కారుణ్య ఆశలతో చెయ్యాలి. దివ్య ఖుర్ఆన్‌లో ఎక్కువ శాతం వాక్యాలు ఈ ముఖ్య విషయము గురించే అవతరించాయి. అల్లాః చెప్పాడు:

﴿ فَاعْبُدِ الله مُخلِصًا لهُ الدِّين، ألا لله الدِّين الخَالِص ﴾ الزمر٣

﴾నిర్మలమైన భక్తితో అల్లాహ్‌నే ప్రార్థింపుము. వినండి! నిర్మలమైన భక్తితో ప్రార్థన అల్లాహ్‌కే తగును﴿. (39: జుమర్ :3) మరో చోట:

﴿ وقَضى ربُّك ألاَّ تَعبُدُوا إلا إيَّاه ﴾ الإسراء ٢٣

﴾నీ ప్రభువు 'తన్ను తప్పనితరులను మీరారాధింప కూడ దనియు' ఆజ్ఞాపించెను﴿. (19: బనీ ఇస్రాఈల్: 23). మరో చోట చదవండి ఈ ఆదేశం:

﴿ فادْعُوا الله مُخلِصِين لَهُ الدِّين ولَو كَرِهَ الكَافِرُون ﴾ غافر ١٤

﴾అవిశ్వాసులు అసహ్యపడినను మీరు అల్లాహ్ నే ప్రత్యేకమైన విశ్వాస భక్తితో ఆరాధించండి﴿. (40: మోమిన్: 14).

అల్లాహ్ పై విశ్వాసములో మరొకటి ఆయన తన దాసులపై విధిగా నిర్ణయించిన ఐదు ఇస్లాం మూల స్థంబాలను విశ్వసించాలి. అవి: (1) అల్లాహ్ మాత్రమే ఆరాధ్యనీయుడు మరియు 'ముహమ్మద్' ﷺ ఆయన ప్రవక్త అని విశ్వసించుట (2) నమాజ్ స్థాపించుట (3) విధి దానం చెల్లించుట (4) రమజాను మాసములో ఉపవాసముండుట (5) మక్కా యాత్ర చేయు శక్తి గలవాడు హజ్ చేయుట. దీనితో పాటు పవిత్ర ఇస్లాం ధర్మం యొక్క ఇతర విధులను కూడ విశ్వసించాలి. అందులో అతి ఉత్తమమైనది మొదటిది 'లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్ రసూలుల్లాహ్'.

విశ్వాస భాగాలలో
నుసారం తన శక్తి మరియు జ్ఞానముతో సర్వ కార్యాలు నిర్వహించువాడు. ఇహపరలోకాల అధికారి. ఆయనే సర్వ లోకాల పోషకుడు. ఆయన దప్ప మరెవ్వడు సృష్టికర్తను లేడు పోషకుడును లేడు మరియు ఆయన తన దాసులకు సన్మార్గము చూపుటకు, వారి ఇహపరలోకాల్లో సన్మార్గము, సాఫల్యము ఎందులోనైతే ఉందో దాని వైపునకు పిలుచుటకు ప్రవక్తలను పంపి, గ్రంథాలను అవతరింప జేసాడు. ఆయన పరమ పవిత్రుడు సాటి లేనివాడు. అల్లాహ్ ఆదేశం:

﴿ الله خَالِقُ كُلِّ شَيءٍ وهُو عَلى كُلِّ شَيءٍ وكيل ﴾ الزمر ٦٢

﴾అల్లాః ప్రతి వస్తువును సృష్టించాడు మరియు ఆయనే ప్రతి వస్తువునకు రక్షకుడు﴿. (39: జుమర్:62).

అల్లాః పై విశ్వాసములో మరొకటి: దివ్య ఖుర్ఆన్ మరియు ప్రవక్త ﷺ ప్రవచనాలలో అల్లాః పవిత్ర నామములు, గుణములు ఏ రీతి లో తెలుప బడ్డాయో అదే రీతిలో ఏలాంటి తిరస్కారము లేకుండా, ఇతరులతో పోల్చ కుండా, నిరాకారునిగా భావించ కుండా విశ్వసించాలి. మరియు ఆ పవిత్ర నామముల భావము ద్వార తెలిసిన గుణములను మానవుల గుణాలతో పోల్చకుండ విశ్వసించాలి. అల్లాః చెప్పెను:

﴿ لَيسَ كمِثلِه شَيءٌ وهُوَ السَّمِيعُ البَصِير ﴾ الشورى ١١

﴾ఆయనకు పోలినది ఏది లేదు. మరియు ఆయనే సర్వము వినువాడు చూచువాడు﴿ (42: షూరా:11).

## 2: (ఈమాన్ బిల్ మలాఇక) దూతలపైవిశ్వాసం:

ఒక ముస్లిం దైవదూతల పై సంక్షిప్తంగ ఇలా విశ్వసించాలి: దూతలను అల్లాః పుట్టించాడు వారి ప్రకృతిలోనే విధేయత రాసాడు. వారిలో ఎన్నో రకాలు. కొందరు 'అర్ష్' (అల్లాః సింహాసనమును) ఎత్తి యున్నారు, కొందరు స్వర్గనరక ద్వారముల పాలకులు, కొందరు మానవుల కర్మములను లిఖించువారు. మరియు అల్లాహు తఆలా ఎవరి విషయమైతె వివరంగా తెలిపాడో వివరంగనే విశ్వసించాలి. ఉ: జిబ్రఈల్, మీకాఈల్, ఇస్రాఫీల్ (శంకు ఊదు దూత) నరక పాలకుడు. హ్జ్రత్ ఆయిషా రజియల్లాహు తఆల అన్హా ఉల్లేఖిస్తు చెప్పారు: ప్రవక్త ﷺ ఇలా చెప్పారని: దూతలు నూర్ (జ్యోతి)తో, జిన్నాతులు అగ్ని జ్వాలలతో, ఆదము మట్టితో పుట్టించబడ్డారు. (ముస్లిం)

## 3: (ఈమాన్ బిల్ కుతుబ్) గ్రంధములపై విశ్వాసం:

ప్రవక్తలు తమ తమ జాతులకు ధర్మము బోధించుటకు అల్లాః వారిపై గ్రంథాలను అవతరింపజేసాడని సంక్షిప్తంగ విశ్వసించాలి. వివరముతో కూడిన విశ్వాసం ఇది: తౌరాత్, ఇంజీల్, జబూర్ మరియు ఖుర్ఆన్ అల్లాః తను పంపిన గ్రంథాలని తెలిపాడు. అన్నిట్లో ఖుర్ఆన్ చాల ఘునత గలది మరియు చివరిది. అది పూర్వ గ్రంథములను రుజూవు పరుచు-తుంది, పరిరక్షిస్తుంది. సర్వ మావవాలపై దాని ననుసరించి సహీ హదీసుల ద్వార రుజూవైన ప్రవక్త పద్ధతిని పాటిస్తూ అతని శాసనాల ప్రకారం నడుచుట విధియుంది. అల్లాః వారిని ఇరుజాతుల వైపునకు ప్రవక్తగ పంపాడు. ఈ దివ్య గ్రంథాన్ని ఆయనపై అవతరింపజేసాడు. దాన్ని హృదయ వ్యాధుల నివారిణిగా, ప్రతి విషయాన్ని స్పష్టం చేయునదిగా మరియు సర్వ లోకాలకు శుభకరమైన, మార్గదర్శకమైనదిగా చేసాడు.

﴿ وهذا كِتابٌ أنزلْناه مُبارَكٌ فاتَّبعُوه واتَّقُوا لعَلَّكُم تُرحَمُون ﴾ الأنعام: ١٥٥

﴾మేము పంపిన ఈ గ్రంధము శుభము గలది. కావున మీరు దీనిని అనుస-రించండి. మీపై దేవుని దయ గలుగటకై భయభక్తులు గలిగి యుండండి﴿. (6: అన్ఆమ్:155). మరోచోట:

﴿ونَزَّلنَا عَلَيكَ الكِتابَ تِبيَانًا لِكُلِّ شَيءٍ وهُدًى ورَحمَةً وبُشرَى لِلمُسلِمِين﴾ النحل ٨٩

﴾మేము నీకు గ్రంథము పంపితిమి. అది ప్రతీ దానిని స్పష్టము నది. విధేయులకు సన్మార్గమును గొప్ప దయను చూపునది, సంతోష వార్త వినిపించునది﴿. (16: నహ్ల్:89).

## 4:(ఈమాన్ బిర్ రుసుల్) ప్రవక్తలపై విశ్వాసం:

అల్లాః ప్రవక్తలను శుభవార్తనిచ్చువారు, హెచ్చరించువారు, ధర్మబోధ చేయు వారుగా పంపాడు. వారిని విశ్వసించినవారు సాఫల్యం పొందువారు మరియు తిరస్కరించినవారు అవమానానికి గురై శిక్షార్హులగుదురు. చివరి ప్రవక్త, ఘనతగల ప్రవక్త మన ప్రవక్త ముహమ్మద్ ﷺ. అల్లాః ఆదేశం:

﴿ ولقد بعثنا في كُلِّ أُمَّةٍ رسولا أنِ اعبُدُوا الله واجتنِبُوا الطاغوت ﴾ النحل ٣٦

﴾మీరు అల్లాఃనే ఆరాధించండి. చిల్లర దైవముల లండి అని సెలవిచ్చి ప్రతీ జాతి వద్దకు ప్రవక్తలను పంపి యున్నాము﴿. (16: నహ్ల్: 36). మరోచోట:

﴿مَا كَانَ مُحمَّدٌ أبا أحدٍ مِن رِجَالِكُم ولكِن رَسُولَ اللهِ وخَاتَمَ النَّبِيِّين﴾ الأحزاب ٤٠

﴾ముహమ్మద్ మీలోని పురుషులకు నెవ్వనికి తండ్రి కాదు. కాని ఆయన అల్లాః యొక్క ప్రవక్త మరియు ప్రవక్తలకు ముద్ర﴿. (33: అహ్ జాబ్: 40).

మిగిత ప్రవక్తల వివరాలు వారి పేర్లతో సహా అల్లాః మరియు ప్రవక్త ﷺ ఏ వివరముతో తెలిపారో ఆ వివరంగా విశ్వసించాలి. ఉ: నూహ్, హూద్, సాలెహ్, ఇబ్రాహీం మరియు తదితర ప్రవక్తలు (అలైహిముస్సలాం).

## 5: (ఈమాన్ బిల్ యౌమిల్ ఆఖిర్) పరలోక విశ్వాసం:

అల్లాః మరియు ప్రవక్త ﷺ తెలిపిన ప్రకారం చని పోయిన తరువాత జరిగే విషయాలన్ని ఇందులోనే వస్తాయి. ఉ: సమాధి శిక్షలు మరియు శుభాలు, ప్రళయ దినము నాటి ఘోరశిక్షలు, వంతెన దాటుట, కర్మములు తూకము చేయబడుట, కర్మల పత్రము మానవులు కుడి చేతనో లేక ఎడమ చేతనో లేక వీపు వెనుక నుంచో తీసుకొనుట, ప్రవక్త ﷺ కు ప్రత్యేకకానుకగ నొసంగ

బడే హౌజె కౌసర్, స్వర్గము నరకము, విశ్వాసులకు అల్లాః దర్శనము, ఆయనతో సంభాషణ మరియు తదితర ఖుర్ఆన్, హదీస్ లో తెలుపబడ్డ విషయాలపై అల్లాః మరియు ప్రవక్త ﷺ తెలిపిన ప్రకారమే విశ్వసించాలి.

## 6: (ఈమాన్ బిల్ ఖజా వల్ ఖద్ర్) అదృష్టంపై విశ్వాసం:

ఇది నాలుగు రకాలు:

**A**: భూత కాలమలో జరిగినది భవిష్యత్తు లో జరగబోయేది, తన దాసుల పరిస్తితులను, వారి జీవనోపాయమును, వారి చావును, వారి చేష్టలను అన్నియు తెలిసినవాడు అల్లాః మాత్రమే. ఇందులో ఏది కూడ ఆయనకు మరుగు లేదు. అల్లాః ఆదేశం:

﴿ إن الله بِكُلِّ شَيءٍ عَلِيم ﴾ التوبة ٤٠

﴾నిశ్చయముగ అల్లాఃకు సర్వము తెలియును﴿. **(9: తౌబ: 115).**

**B**: ఆయన నిర్ణయించిన దాన్ని రాసి ఉంచాడు. అల్లాః ఆదేశం:

﴿ وكُلَّ شَيءٍ أحصَيناهُ فِي إمامٍ مُبِين ﴾ يس ١٢

﴾మేము ప్రతి వస్తువును స్పష్టమైన గ్రంథములో ఉంచియున్నాము﴿. **(36: యాసీన్: 12).**

C: ప్రతీ విషయము తనిష్టముపై ఆధారపడియున్నది. తను తలచినది తక్షణమే అవుతుంది. మరియు తను తలచనిది కానే కాదు అని విశ్వసించాలి. అల్లాః ఆదేశం:

﴿ كَذلِكَ الله يَفعَلُ ما يَشاء ﴾ آل عمران ٤٠

﴿అల్లాః ఎలా కోరినది అలా అవుతుంది﴾. (3: ఆలె ఇమ్రాన్: 40).

D: సర్వాన్ని అల్లాయే సృష్టించాడు. ఆయన దప్ప మరెవ్వడు సృష్టికర్త, పోషకుడు కాడు. అల్లాః ఆదేశం:

﴿ذلِكُم الله ربُّكُم لا إله إلا هُو خَالِقُ كُلِّ شَيءٍ فاعبُدُوه وهُو على كُلِّ شيءٍ وكِيل﴾ الأنعام ١٠٢

﴿ఆయనే మీ ప్రభువగు అల్లాః. ఆయన తప్ప వేరు దైవం లేదు. ఆయన సర్వమునకు సృష్టికర్త. కావున ఆయన్నే మీరు
మునకు రక్షకుడు﴾. (6: అన్ ఆమ్:102).

## నవాఖిజె ఇస్లాం:

ముస్లిం ఎన్నో కారణాల వల్ల ధర్మభ్రష్టుడవుతాడు. అందులో భయంకరమైన పది కారణాలు దిగువ తెలుప బడుతున్నవి:

1: షిర్క్ బిల్లాః (అల్లాః తో సాటి కల్పించుట). అల్లాః ఆదేశం:

﴿ إنَّهُ مَن يُشرِكْ باللهِ فَقَد حَرَّمَ الله عليهِ الجَنَّةَ ومأواه النَّار وما لِلظَّالِمِين مِن أنصار﴾ المائدة ٧٢

﴿ఎవడు అల్లాఃతో సాటి కల్పించునో అట్టి వానికి అల్లాః
చెను. వాని నివాసము నరకము. పాపులకు సహాయము చేయువాడెవడు లేడు﴾. (5: మాఇద: 72).

సమాధుల వద్ద దుఆ, మొక్కు బడులు, జుబ చేయుట మరియు వారి నుంచి సహాయము కోరుట కూడ షిర్క్.

2: అల్లాహ్‌కు తనకు మధ్య ఒకరిని మధ్యవర్తిగ నుంచి, వారితో సిఫారసు కోరుతు, (పరలోక మోక్షానికి) వారిపై నమ్మకం ఉంచేవాడు కాఫిరగును.

3: ముష్రికులను అవిశ్వాసులని అనకుండ, వారి కుఫ్ర్ (అవిశ్వాసము)లో సందేహపడువారు లేక వారి మతమును సత్యమనుకునే వారు అవిశ్వాలగుదురు.

4: ఇతరుల పద్ధతిని ప్రవక్త ﷺ పద్ధతి కన్న ఉత్తమమనుకునేవారు. ఇతరుల ఆదేశాలను ప్రవక్త ﷺ ఆదేశంకన్న మంచిదనుకునెవారు కాఫిరులవుతారు. అది ఎలా అనగ ఏ చట్టాలను ఈ నాటి ప్రజలు అనుసరిస్తున్నారో అవి ఇస్లాం చట్టంకన్న మేలైనదనుట. ఇస్లాం చట్టం ఈ కాలంలో పనికిరాదు. లేక ఈ కారణంగానే ముస్లిములు వెనకబడి పోతున్నారు అనుకొనుట. లేక ఇస్లామును కేవలం దైవ ధ్యానము వరకే పరిమితం చేసి అది జీవిత వ్యవహారాల్లో పనికిరాదు అనుకొనుట. లేక అల్లాహ్ ఆదేశానుసారం దొంగ చేతులు నరుకుట, వివాహితులైన వ్యబిచారులను రాళ్ళతో కొట్టి చంపుట ఈ కాలానికి అనుకులంగా లేవు అనుట. లేక హద్దుల్లో మరియు జీవిత వ్యవహారాల్లో ఇస్లామేతర ఆదేశాలను అనుసరించుట యోగ్యమని అనుట. అతను అది ఇస్లాం ధర్మంకన్న ఉత్తమము అని విశ్వసించనప్పటికి అతను అవిశ్వాసి అవుతాడు. ఎందుకనగా ఈ విధంగా హరాంను హలాల్ చేసినట్టువుతుంది. హరాం ను హలాల్ చేయు వారు కాఫిరలవుతారు.

5: ప్రవక్త ﷺపై అవతరించిన దానితో అసహ్యపడేవాడు దానిపై ఆచరించినప్పటికి అవిశ్వాసి అవుతాడు. అల్లాహ్ ఆదేశం:

﴿ ذلِك بِأَنَّهُم كَرِهُوا ما أنزَلَ الله فَأَحبَطَ أعمَالَهُم ﴾ محمد ٩

﴾ఇది వీరు అల్లాహ్ పంపిన దానిని సమ్మతింపనందు వలన గలిగెను. కావున అల్లాహ్ వీరి కార్యములను వ్యర్థపరిచెను﴿. (49: ముహమ్మద్: 9).

6: ప్రవక్త తెచ్చిన ధర్మముతో లేక సత్ఫలితము లేక దుష్ఫలితముతో పరిహాసించిన, ఎగితాలి చేసినవాడు అవిశ్వాసుడవుతాడు. అల్లాః ఆదేశం:

﴿ قُل أبِاللهِ وآياتِه ورسُولِه كُنتُم تَستَهزِؤون، لاتَعتَذِرُوا قَدكَفَرتُم بَعد إيمَانِكُم﴾ التوبة ٦٥،٦٦

﴾ఏమి మీరు అల్లాఃతోను, ఆయన వాక్యములతోను, ఆయన ప్రవక్తతోను పరిహాసములాడుచుంటిరా. మీరు సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన పిదప అవిశ్వాసులైతిరి﴿. (9: తౌబ: 65,66).

9: చేతబడి చేయువారు మరియు దానితో ఇష్టపడేవారు అవిశ్వాసులవుతారు. అల్లాః ఆదేశం:

﴿وما يُعلّمانِ مِن أحدٍ حتّى يَقولا إنّما نحنُ فِتنَةٌ فَلا تَكفُر﴾ البقرة ١٠٢

﴾ఆ ఇద్దరు దూతలు మేము శోధనకున్నాము, కావున మీరు అవిశ్వాసులు కాకండి అని చెప్పినంత వరకు ఎవరికి వారు నేర్పకుండిరి﴿. (2: బఖర:102).

8: ముస్లిములకు పోటిగా ముష్రికులతో ఉండి వారికి సహాయపడువారు అవిశ్వాసులవుతారు. అల్లాః ఆదేశం:

﴿ ومَن يَتوَلّهُم مِنكُم فَإنّهُ مِنهُم إنّ الله لا يهدي القَومَ الفاسِقِين﴾ المائدة ٥١

﴾మీలో నెవ్వరైతే వారికి సహాయపడుదురో వారు వారిలోనే అగుదురు. నిశ్చయముగ అల్లాః దుర్మార్గులకు సన్మార్గము చూపడు﴿. (5: మాఇద: 51).

9: ఇస్లాము ధర్మము నుండి దూరమగుటకు కొందరికి అవకాశం ఉంది అని నమ్మువారు అవిశ్వాసులు. అల్లాః ఆదేశం:

﴿ ومَن يبتغِ غيرَ الإسلامِ دِيناً فَلَن يُقبَلَ مِنهُ وهُـو فِي الآخِـرَةِ مِـن الخَاسِـرِين ﴾ آل عمران ٨٥

﴾ఎవడు ఇస్లాం మతము తప్ప వేరు మతము కోరునో అది ఎన్నటికిని అంగీకరింపబడదు. అతడు పరలోకమునందు నష్టము పొందువారితో చేరును﴿. (3: ఆలెఇమ్రాన్: 85).

ఎవరి వరకయితే ప్రవక్త ﷺ ధర్మం అందినదో వారు దాన్ని వదలి ఇతరులను అనుసరించుట యోగ్యం లేదు. ప్రవక్త ﷺ యొక్క విధానం గాకుండ ఇతరుల విధానంలో మోక్షము ఉంది అని నమ్ముట కూడ యోగ్యం లేదు.

10: ఇస్లాం ధర్మాన్ని తిరస్కరించి దానిని నేర్చుకొననివాడు, ఆచరించని వాడు అవిశ్వాసి. అల్లాః ఆదేశం:

﴿ ومَن أظلمُ مِمَّن ذُكِّر بآياتِ ربِّه ثُم أعرَضَ عَنهـا إنـا مِن المُجرِمِيـن مُنتَقِمُـون﴾ السجدة ٢٢

﴾ఎవడు తనకు ప్రభువు వాక్యములు బోధింపబడగా వాటి నుండి ముఖము త్రిప్పుకొని పోవునో వాని కంటె ఎక్కువ దుర్మార్గుడెవడు లేడు. తప్పక మేము ఇట్టి పాపాత్ములతో బదులు తీసుకుందుము﴿. (32: సజ్దా: 22).

ఇది ఇస్లాం యొక్క మూల విద్య విషయము. దీన్ని నేర్చుకునే వ్యక్తి ముస్లిం అవుతాడు. దాన్ని నేర్చుకోకుండ తిరస్కరించినవాడు కాఫిరవుతాడు అని భావం. ఇస్లాం యొక్క పూర్తి వివరాలు నేర్చుకొనుట అని భావం కాదు. ఇలాంటి విద్య విషయములో పరిహాసాలాడి నేర్చుకోక పోవడం తిరస్కరించి నట్టవుతుంది. కాని గత్యంతరము లేక పరిస్థుల ప్రభావానికి గురి అయినవాడు, అతనిపై ఎలాంటి దోషము లేదు.

**وصلى الله على نبينا محمد و آله و صحبه وبارك وسلم تسليما كثيرا**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1 | ఏకత్వము | 3 |
| 2 | తౌహీదె రుబూబియ్యత్ | 3 |
| 3 | తౌహీదె ఉలూహియ్యత్ | 5 |
| 4 | తౌహీదె అస్మా వస్సిఫాత్ | 6 |
| 5 | "లాఇలాహఇల్లల్లాః"యొక్క భావము | 7 |
| 6 | "లాఇలాహ ఇల్లల్లాః": ఘనత | 8 |
| 7 | "లాఇలాహ ఇల్లల్లాః" యొక్క నిబంధనలు | 10 |
| 8 | 'ముహమ్మదుర్ రసూలుల్లాః' యొక్క భావము | 15 |
| 9 | ఇస్లాము ధర్మము యొక్క మూల సూత్రాలు | 16 |
| 10 | అల్లాఃపై విశ్వాసం | 17 |
| 11 | దూతలపైవిశ్వావాసం | 20 |
| 12 | గ్రంధములపై విశ్వాసం | 21 |
| 13 | ప్రవక్తలపై విశ్వాసం | 22 |
| 14 | పరలోక విశ్వాసం | 22 |
| 15 | అదృష్టంపై విశ్వాసం | 23 |
| 16 | నవాఖిజె ఇస్లాం | 23 |